జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 15,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8



# మాజీ సర్పంచ్ ఆత్మహత్యయత్నం

- గ్రామ పంచాయతీకి తాళం వేసిన మాజీ సర్పంచ్
- అభివృద్ధికై 50 లక్షల పైచిలుకు అప్పులు చేసిన నడికూడ మాజీ సర్పంచ్



2



# ప్రకృతి వైద్యం పేరుతో..
# నాటు వైద్యం

- ఆకు పసరుకు రూ. 5 వేలు తీసుకొంటున్న నాటు మందు వైద్యుడు
- గతంలో డ్రైవర్ నేడు నాటు మందు వైద్యుడు
- గుట్టు చప్పుడు కాకుండా నడిపిస్తున్న వైనం

వివరాలు 2

**మంగపేట, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ):**

ప్రకృతి వైద్యం పేరుతో నాటు వైద్యం చేస్తూ ఆకుపసరుకు ఐదు వేలు తీసుకొంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.మద్యం బాధితులకు పసరు మందుతో మానిపిస్తానని నమ్మబలుకుతూ అమాయకుల నుండి కొంత కాలంగా వేలకు వేలు గుంజుతున్న నకిలీ వైద్యుని బాగోతం ఆలస్యంగా మండల కేంద్రంలో శుక్రవారం బయటపడింది.



# అడుగంటిన జలాలు..
# ఎండుతున్న పొలాలు..
## రైతన్నకు తప్పని కన్నీళ్లు



2

**డోర్నకల్ ఫిబ్రవరి14( ప్రజాజ్యోతి) :**

ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసి తమ పంటలను కాపాడాలని డోర్నకల్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గొల్లచర్ల, చిలుకోడు,ఫకీరాతండా,తెల్లబండ తండా, బూరుగుపాడు, మన్నెగూడెం,రావిగూడెం, మలయ్యకుంట తండా, తోడేళ్లగూడెం, కన్నెగుండ్ల,వెన్నారం,ఉయ్యాలవాడ, గ్రామాలకు చెందిన రైతులు వరిపంట వేసి కళ్ళముందే వరి ఎండుతుంటే ...

# పీఎం శ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు
# నిధులను వినియోగించాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :**

పీఎం శ్రీ  పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీఓ లు, ఎంఈఓ లు, ఏ ఈ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

వివరాలు 2లో...

# అగ్రంపాడు జాతరకు పోటెత్తిన భక్తులు..



వివరాలు 2లో..

## అడుగంటిన జలాలు.. ఎండుతున్న పొలాలు.. రైతన్నకు తప్పని కన్నీళ్లు

**డోర్నకల్ ఫిబ్రవరి14( ప్రజాజ్యోతి) :** ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసి తమ పంటలను కాపాడాలని డోర్నకల్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గొల్లచర్ల, చిలుకోడు,ఫకీరాతండా,తెల్లబండ తండా, బూరుగుపాడు,మన్నెగూడెం,రావిగూడెం, మలయ్యకుంట తండా,తోడేళ్లగూడెం, కన్నెగుండ్ల,వెన్నారం,ఉయ్యాలవాడ, గ్రామాలకు చెందిన రైతులు వరిపంట వేసి కళ్ళముందే వరి ఎండుతుంటే వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటల సాగుచేస్తే మిర్చి వరి పంటలు సకాలంలో సాగు నీరు అందించకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. గతంలో రైతులకు సరిపడా సాగునీరు వచ్చిందని, ఇప్పుడు పంటలు ఎండిపోయే కాలం వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారు లు, ప్రభుత్వం రైతులను పట్టించుకొని పంటకు సాగునీరు ఇచ్చి పంటలను రక్షించాలని కోరారు.

**మా గోస ఎవ్వరికీ పట్టడం లేదు.... రామచంద్రుడా**

సాగు నీటి ఇబ్బందులు ఎదురైతే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మా గోస ఎవ్వరికి పట్టడం లేదు. చూస్తాం. చేస్తామంటున్నారు. కానీ ఇంత వరకు చుక్కా నీరు పైనుంచి విడుదల కాలేదు. దీంతో పంటలు బీళ్లుగా మారుతున్నాయి. ఇప్పటికైనా డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ రైతుల మొర ఆలకించి ఇరిగేషన్ ఏఈ,డిఈ లకు సమస్యను తెలియపరచి ఎస్సారెస్పీ ద్వారా త్వరిత్వరగా డోర్నకల్ కు నిరు విడుదల చేయాలని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ రామచంద్రుని వేడుకుంటున్నారు.

## అగ్రంపాడు జాతరకు పోటెత్తిన భక్తులు..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మినీ మేడారంగా పిలవబడే ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. శుక్రవారం దర్శనానికి భక్తులు బారులు తీరారు. మినీ జాతరకు పెద్ద మొత్తంలో భక్తులు తరలి వచ్చి తల్లులను దర్శించుకుంటున్నారు. పుట్టెంట్రుకలు సమర్పిస్తూ, నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద మొత్తంలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. పూజారులు, ఎన్డోన్మెంట్ అధికారులు భక్తులకు దర్శనం చేసుకునేందుకు ఇబ్బందులు కలుగ కుండా చూసుకున్నారు.

## మాజీ సర్పంచ్ ఆత్మహత్యయత్నం

**-గ్రామ పంచాయతీకి తాళం వేసిన మాజీ సర్పంచ్.**

**-అభివృద్ధికై 50 లక్షల పైచిలుకు అప్పులు చేసిన నడికూడ మాజీ సర్పంచ్.**



**పరకాల, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :**



హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు గ్రామ అభివృద్ధి కోసం పెట్టిన బిల్లులు రాకపోవడంతో శుక్రవారం నడికూడ గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. 2018లో సర్పంచ్ గా గెలిచిన నుండి గ్రామ అభివృద్ధి కోసం దొరికిన కాడల్లా అప్పులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేశానని కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఇంతకాలమైనా మాకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పుల బాధలు భరించలేక కుటుంబ సభ్యులందరం రోడ్డుపై పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో గ్రామానికి చెందిన కొంతమంది ఆయనను వారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నిజాయితీగా పనిచేసే 50 లక్షల పైచిలుకు అప్పులు తెచ్చానని వాటన్నిటికీ బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తే తన కుటుంబం తాను బ్రతికి బట్ట కడతామని లేకుంటే ఆత్మహత్య శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయనకి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని గ్రామస్తులు కోరారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీఓ లు, ఎంఈఓ లు, ఏ ఈ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని ( స్నాక్స్ ) అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల జిపిఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ )పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జులను అందించాలన్నారు. జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శిని లో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైద్యం పేరుతో నాటు వైద్యం

**మంగపేట, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి ):** ప్రకృతి వైద్యం పేరుతో నాటు వైద్యం చేస్తూ ఆకుపసరుకు ఐదు వేలు తీసుకొంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం బాధితులకు పసరు మందుతో మానిపిస్తానని నమ్మబలుకుతూ అమాయకుల నుండి కొంత కాలంగా వేలకు వేలు గుంజుతున్న నకిలీ వైద్యుని బాగోతం ఆలస్యంగా మండల కేంద్రంలో శుక్రవారం బయటపడింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఉంటున్న ఓ యువకుడు కొంత కాలంగా నకిలీ వైద్యుడి అవతారమెత్తి గుట్టు చప్పుడు కాకుండా మద్యం బాధితులకు పసరు నాటు మందు పేరుతో ఒక్కొక్కరి నుండి 5116 రూపాయలు గుంజుతున్నట్లు బాధితులు ఆరోపించారు. పాలకుర్తి మండలం వల్మిడికి చెందిన కొందరు,కరీంనగర్ కు చెందిన మద్యం బాధితులు ఆ వ్యక్తి దగ్గరకు వచ్చి మద్యం మానడానికి మందు తాగామని అది మాకు పనిచేసిందని చెప్పడంతో అదే గ్రామానికి చెందిన సయ్యద్ నజీర్ అనే మద్యానికి బానిసైన యువకుడిని తల్లి తండ్రులు శుక్రవారం మండల కేంద్రంలోని పసరు నాటు మందు వైద్యుడి ఇంటికి తీసుకొచ్చారు. బాధితులతో మాట్లాడిన నాటు మందు వైద్యుడు మద్యం మానడానికి రెండు కోర్సుల పసరు నాటు మందు వాడాలని,ఒకసారి 5116 రూపాయలు కడితే రెండు డోసులు ఇస్తున్నామని వైద్యుడు చెపుతున్నాడు.గతంలో మీరు మందు పోసిన వ్యక్తులు కేవలం వెయ్యి రూపాయలలోపే ఖర్చు అవుతుందని తమతో చెప్పడంతో తాము వచ్చామని, అంత డబ్బు తమ వద్ద లేవని పేదరికంలో ఉన్నాము కాస్త కనికరం చూపి తీసుకోండి అంటూ వేడుకున్నా వైద్యుడు వినకుండా 5116 ఇవ్వాల్సిందేనంటూ తేల్చి చెప్పాడు. దీంతో కొంత కాలంగా తన ఇంట్లోనే గోప్యంగా నడుపుతున్న'పసరు నాటు వైద్యం' వ్యవహారం బయటపడింది. అక్కడకు చేరిన మీడియా రమేష్ వ్యవహారంపై ఆరా తీయడంతో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి.మండల కేంద్రానికి చెందిన ఈ వ్యక్తి 2010 నుండి 2015 మధ్య కాలంలో లక్ష్మీనర్సాపురం గ్రామంలోని శ్రీనాగులమ్మ ఆలయం ట్రస్టీ బాడిశ రామకృష్ణ స్వామీజీ వద్ద డ్రైవర్ గా, ఆలయంలో కాపరిగా పని చేశాడని తెలిసింది. ఈ క్రమంలోనే ఆలయానికి వచ్చే భక్తులకు రామకృష్ణస్వామి చెప్పే నాటువైద్యం గురించి తెలుసుకుని అక్కడ పని బంద్ చేసి ఇంట్లోనే నాటు వైద్యం చేయడం ప్రారంభించినట్లు తెలిసింది. అక్కడి



గుడికి వచ్చే భక్తుల వివరాలు గుట్టుగా సేకరించి వారిని ఫోన్లలో సంప్రదిస్తూ అక్కడ ఆలయం మూసివేశారని, అదే వైద్యం తాను తన ఇంటి దగ్గర చేస్తున్నట్లు వారితో నమ్మబలికి పసరు వైద్యం చేస్తున్నట్లు తెలిసింది.ఆ వ్యక్తికి నాటు వైద్యం పట్ల ఎలాంటి అనుభవం లేదని, అయినా మద్యం మానిపిస్తానంటూ నమ్మబలికి పేదల నుండి వేలకు వేలు గుంజుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయంలో పలు మార్లు మందు తాగినా మద్యం మానని వ్యక్తులతో గొడవలు జరిగాయని చుట్టు పక్కల ప్రజలు చెబుతున్నారు. ఎలాంటి శాస్త్రీయత లేని పసరు నాటు మందు పోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ నాటు వైద్యుడిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ముఖ్య సమావేశమైన బోయినపల్లి ప్రవీణ్ రావు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** మెదక్ కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన బిజెపి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి కరీంనగర్ పార్లమెంటు ప్రబారి బోయినపల్లి ప్రవీణ్ రావు. హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి పాల్గొని. ఎమ్మెల్సీ ఎన్నికలకు చేపట్టవలసిన కార్యాచరణను గూర్చి దిశా నిర్దేశం చేయడం జరిగింది. మెదక్ కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ నియోజకవర్గ బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా ప్రతి ఒక్క ఓటర్ని కలిసి అభ్యర్థించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముస్కె వెంకటేష్ యాదవ్, జనగాని కృష్ణయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, పల్లెపాటి మధుకర్, నాంపల్లి అశోక్, ఎర్రోళ్ల రాజు, చేదురాల వెంకటేష్, వీరమల్ల కృష్ణారెడ్డి, అల్లి కుమార్, కోరే కార్తిక్, కోడెం రమేష్, ఎర్ర గొల్ల రాజు, వంగ రమేష్, గడ్డం మధుకర్ రెడ్డి, రాకేష్, నరేష్, కొలిపాక శ్రీను, సిద్దు, వినయ్, వేల్పుల శ్రీను, కిరణ్,



బొక్కలపాటీ కుమార్, మన్నుర్తి తిరుపతి, పోలు శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను వేరుగా అందించడంపై అవగాహన పెంచండి

**-బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**-కంపోస్టు యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

చెత్తను వేరుగా అందించడంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. నగరంలోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహిస్తున్న కంపోస్టు యూనిట్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కంపోస్టు కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్థ శానిటేషన్ నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా పలు డివిజన్ లను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా తడి, పొడి చెత్తను వేరుగా అందించడంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, తడి చెత్తను కంపోస్టు యూనిట్ లకు, పొడి చెత్తను డిఆర్సిసి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మోడల్ డివిజన్ల నుండి సేకరించిన తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతున్నదని, ఇవి సఫలం ఐతే అన్ని డివిజన్ లలో ఇవే తరహా విధానాలు అవలంబిస్తూ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహించబడుతున్న డ్రై రిసోర్స్ సెంటర్ ను సందర్శించి పొడి చెత్త సేకరణ కోసం నిర్వహిస్తున్న నమోదు రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి, ఎం. హెచ్.ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్ రాజ్, వెంకన్న, ఐటిసి వావ్ ప్రతినిధి పవన్, ఎంఐఎస్ గౌతమి పాల్గొన్నారు



# పుల్వామా ఉగ్రదాడికి ఆరేళ్లు..మౌనం పాటించిన ప్రభుత్వప్రయివేట్ పాఠశాలలు



**సంగెం,ఫిబ్రవరి14(ప్రజజ్యోతి):**

ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఫిబ్రవరి14ను ప్రేమికుల రోజును ఘనంగా జరుపుకుంటున్నారు. కానీ,భారత్ కు మాత్రం బ్లాక్ డే.. 2019లో ఇదే రోజున జమ్ము కశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 40 మంది జవాన్లు వీరమరణం పొందారు. ఈ ఘటన జరిగి నేటికి ఆరేళ్లు. శుక్రవారం రోజున సంగెం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,విద్యాభారతి హైస్కూల్,లో ప్రాణాలు కోల్పోయిన జవాన్లను గుర్తుచేసుకుంటూ..రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై లేత్‌పుర (అవంతిపురా సమీపం)లో బస్సులో ప్రయాణిస్తున్న సైనికులపై ఉగ్రవాదులు ఆత్మహుతి దాడికి పాల్పడ్డారని,దాదాపుగా 2500 మంది సైనికులతో 78 బస్సులు వెళ్తున్న సమయంలో 5వ బస్సుపై ఈ దాడి జరిగిందని,దాడిలో పాల్గొన్న ఆ ఉగ్రవాది కూడా హతమయ్యాడు. జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడింది. ఈ ప్రమాదంలో బస్సు తునాతునకలైంది. జవాన్ల శరీరాలు ఛిద్రమయ్యాయి. ఈ దాడి తర్వాత అక్కడే దాక్కున్న ఉగ్రవాదులు సైనికుల పైకి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. వెంటనే దాడి నుంచి తేరుకున్న జవాన్లు ప్రతిదాడి చేశారని వారు గుర్తుచేశారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాల భారిన పడవద్దు..

**- కేర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్ కుమార్**





**దామెర, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

యువత మత్తు పదార్థాల భారిన పడవద్దని, చేడు వ్యసనాలకు బానిస కావద్దని కేర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు శుక్రవారం జాగృతి పోలీస్ కళా బృందం వారిచే దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒగ్లాపూర్ గ్రామ పరిధిలో కేర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కాలేజ్ లో యువత గంజాయి డ్రగ్స్, గుట్కమత్తు పదార్థాల బారిన పడవద్దని, గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచార మందించాలని చెప్పు, చదువు యొక్క ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడుతు, కాలేజ్ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలేజ్ యాజమాన్యం, అధ్యాపక బృందం, కళాబృందం ఇంచార్జి నాగమణి గారు, సభ్యులు, హెచ్సి విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# తునికాకు టెండర్ల పైన ప్రభుత్వనిర్లక్ష్యం సరికాదు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



**కొత్తగూడ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

తునికాకు టెండర్లు ఇంకెప్పుడు పిలుస్తారు తునికాకు ప్రూనింగ్ సీజన్ దాటిపోతున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో తునికాకు టెండర్లను పిలవకపోవడంలో ఆంతర్యమేమిటని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రశ్నించారు. ఈరోజు కొత్తగూడ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఒరిస్సా, మధ్యప్రదేశ్,చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలలో తునికాకు టెండర్లు ఖరారయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారి కూడా టెండర్లు పిలవకపోవటం శోచనీయమన్నారు. అటవీప్రాంతం లోని ఆదివాసీ, గిరిజన పేదవర్గాల వారికి వేసవిలో ఉపాధి కల్పించే తునికాకు ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల లాభాన్ని గడిస్తున్నదని,అయినప్పటికీ సకాలంలో టెండర్లు పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలోనే టెండర్లు నిర్వహించే ప్రభుత్వం, అటవీశాఖ ఇంతవరకు ఎందుకు టెండర్లు పిలవలేదని ఆయన అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ప్రూనింగ్ నిర్వహిస్తేనే నాణ్యమైన తునికాకు వస్తుందని కానీ ఫిబ్రవరి మధ్యలోకి వచ్చినా టెండర్ల నిర్వాహణే ఇంకా మొదలు పెట్టలేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో తునికాకు సేకరణ కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఐలయ్య అన్నారు. తునికాకు టెండర్ల ఆలశ్యంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,వాటన్నింటినీ నివృత్తి చేసి తక్షణమే టెండర్లు పిలిచి ఏజెన్సీ ప్రజలు ఉపాధి కోల్పోకుండా చూడాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఆలశ్యం చేయటం వలన కాంట్రాక్టర్లు పక్క రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ తునికాకు యూనిట్లు తీసుకొన్నారని,ఇప్పుడు టెండర్లు పెట్టినా ఆకు దిగుబడి రాదనే కారణంగా కాంట్రాక్టర్లు ముందుకు రారని అన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధి విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటన్నారు. వెంటనే టెండర్లు నిర్వహించకపోతే ప్రజాందోళన నిర్వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాటి రామయ్య, మద్దెల వెంకటేష్, ఈసం రామస్వామి, ఈసం సారయ్య,మద్దెల విజయ, లక్ష్మి, పాల్గొన్నారు.

# తంబు పెట్టు.. పైసా పట్టు..

**-పేదల బియ్యంతో రేషన్ డీలర్ల దందా**

**-లబ్దిదారుల నుండి రేషన్ డీలర్లే బియ్యం కొంటున్న పరిస్థితి- కొమటిపల్లిలోని రేషన్ షాప్ నెంబర్ 24 ను సీజ్ చేసిన సివిల్ సప్లై అధికారులు**



**ఇనుగుర్తి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కొమటిపల్లి గ్రామంలోని బానోత్ శాంతికి చెందిన రేషన్ షాప్ నెంబర్ 24ను సివిల్ సప్లై అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. వివరాలలోకి వెళితే కేసముద్రం మండ లంలోని తిమ్మంపేట గ్రామంలో వీరాంజనేయ రైస్ మిల్లు యాజమాని రేషన్ బియ్యం కొనుగోలు చేసి నూకలుగా మారుస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించి 15క్వింటాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి విచారించగా కొమటిపల్లి గ్రామంలోని రేషన్ డీలర్ వద్ద కొనుగోలు చేసినట్లు నిర్ధారణ కావడంతో అధికారులు దాడులు నిర్వహించి రేషన్ షాప్ సీజ్ చేశారు.

**అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం**

రేషన్ షాపులో ఉన్న బియ్యం,ఆన్లైన్ ఈ- పాస్ లో ఉండవలసిన బియ్యం కంటే 7.50క్వింటాలు ఎక్కువగా ఉండటంతో లబ్దిదారుల నుండి తంబు పెట్టించుకొని బియ్యం ఇవ్వకుండా డబ్బులు చెలిస్తున్నారని గ్రహించి రేషన్ షాప్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 7.50క్వింటాల బియ్యా న్ని స్వాధీనం చేసుకుని నిత్య అవసర సరుకుల చట్టం 2016 ప్రకారం రేషన్ షాప్ ను సీజ్ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.

# జిల్లా ప్రజా పరిషత్ నూతన డైరీ ఆవిష్కరణ.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

2025 సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ డిప్యూటీ సీఈవో ల నూతన డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు. సీఈఓ యం.విద్యాలత డి.ఆర్.డి.ఓ మేన శీను, డిప్యూటీ సీఈ వో భూఖ్య రవి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ యం. శ్రీనివాస రావు, యంపిడీఓ ల సంఘం అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు.

# దామెర సంజీవయ్య జయంతి వేడుకలు

**చిట్యాల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామెర సంజీవయ్య జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రం రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ దామర సంజీవయ్య తొలి దళిత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడం దేశం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు పాలకుంట్ల చందర్ భద్రయ్య మొగిలి సాంబయ్యపాల్గొన్నారు.

# మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్ఠ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**-ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వర స్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు, బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్ మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగు నీరు వసతి, ట్రాఫిక్ క్రమబదీ కరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరమ త్తులు చేపట్టాలని జిడబ్ల్యు ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు, అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్, శ్రీనివాస్ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, ఎస్ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏవివి కళాశాలలో 'ప్రేమ మరియు లక్ష్యం' పై చర్చా గోష్టి

**-యువత లక్ష్యాన్ని ప్రేమించి ఉన్నత శిఖరాలను అందుకోవాలి**

**-ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం యువ విద్యార్థులకు ప్రేమ వర్సెస్ జీవిత లక్ష్యంపై చర్చ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకురాలు సైకాలజిస్ట్ డాక్టర్ ఎస్ అనిత హాజరై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత లక్ష్యం వైపా ప్రేమవైపా అనే దానిపై విస్తృతమైన చర్చ జరిపి చివరకు ఉన్నతమైన లక్ష్యం వైపే యువత మొగ్గు చూపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు, అనిత విద్యార్థులను అభినందిస్తూ యువతకు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రేమ కన్నా లక్ష్యం ఎంతో ముఖ్యమని, జీవితంలో స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానినే ప్రేమించాలని అన్నారు. లక్ష్యంపై ఇష్టంతో కొంత త్యాగము, ఓర్పు, కష్టాన్ని తట్టుకునే శక్తి లభిస్తుందని తద్వారా మీ లక్ష్యం చేరుకోవడం చాలా సులువుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థితికి/ స్థానాలకు చేరుకున్నాక మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్న దాదాపు అది మీకు సత్ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. కావున ముందు లక్ష్యాన్ని ప్రేమించి సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని వాలంటీర్లను కోరారు. అనంతరం పుల్వామాలో జరిగిన టెర్రరిస్ట్ దాడిలో మరణించిన భారత వీర జవానులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు రమ్య, సీనియర్ వాలంటీర్ దేవిశ్రీ ప్రసాద్, దస్తగిరి, చిరంజీవి పాల్గొన్నారు.

# రేషన్ కార్డుకు మళ్లీ దరఖాస్తు అవసరం లేదు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** .... రేషన్ కార్డుకు మళ్ళీ దరఖాస్తుది అవసరం లేదని తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామ సభ, ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్ళీ 'మీసేవ' పోర్టల్లో అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గ్రామసభల్లో 2,451, ప్రజాపాలనలో 2,128, మొత్తం 4,579 దరఖాస్తులు వచ్చాయన్నారు. డబుల్ అప్లికేషన్లు 1,284 తీసేయగా మిగిలిన 3,295 డేటా ఎంట్రీ చేసినట్లు తెలిపారు. ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసి సంబంధిత శాఖకు పంపించమన్నారు. 8

# మరిపెడ మండలంలో అంతర్గత మార్కుల పరిశీలన



**మరిపెడ్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మరిపెడ మండలంలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ అనంతరావు, బయగాని రామ్మోహన్, ఎన్. పవన్ కుమార్ అంతర్గత మార్కుల పరిశీలన టీం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి, మహాత్మ జ్యోతిబా పూలే మరిపెడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తానంచెర్ల లో అంతర్గత మార్కుల పరిశీలన శుక్రవారం చేయడం జరిగినది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల మార్కులను పరిశీలించి, ఉపాధ్యాయ బృందానికి తగిన సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో మండల విద్యాధికారిణి అనిత దేవి, ప్రధానో పాధ్యాయులు మురళీకృష్ణ, అనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, మరియు పెరికేడ్ గ్రామ పార్టీ నాయకులు, మాజీ టి. పి. సి .సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ని, మరియు ఆకుల సురేందర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ, అభిమానాన్ని చాటుకున్నవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్, పెరికేడు గ్రామపార్టీ అధ్యక్షులు తీగాల సాయిలు, మండల ముఖ్య నాయకులు:- తౌడిశెట్టి రామారావు, ఎండి నయీమ్, సుతారి యాదగిరి, బండి కుమార్, నారాయణ, ఆకారపు వెంకటాచారి, ఎడపెల్లి నరేందర, బండి చిన్న కుమార్, కోరుకొప్పుల సుధాకర్, గడ్డం సుధాకర్, వేర్పుల యాకయ్య, గారి నరేష్, గారే వెంకన్న, సేనాపతి, పాల్గొన్నారు.

# కళాకారుల ఫోరం మహిళా కన్వీనర్ గా సిద్ధమల్ల ప్రణీత



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ..తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం విభాగం భీమదేవరపల్లి మండలం మహిళా విభాగం కన్వీనర్ గా సిద్ధమల్ల ప్రణీత ఎంపిక చేశారు. ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం భీమదేవరపల్లి మండలం మహిళా విభాగం సిద్ధమల్ల ప్రణీతను కన్వీనర్ గా ఎన్నుకున్నట్లుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్ర కళాకారుల విభాగం కన్వీనర్ ఎల్ల పోశెట్టి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమ సమయంలో ఎన్నో పాటలు పాడుతూ ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేస్తూ తన కలను గుర్తించి ఈ పదవి బాధ్యతలు అప్పచెబుతున్నామని తెలిపారు. అనంతరం సిద్ధమల్ల ప్రణీత మాట్లాడుతూ నాకు ఈ పదవి బాధ్యతలను ఇచ్చినందుకు ఎల్లప్పుడూ భీమదేవరపల్లి మండల కళాకారులు అందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలుపుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ కి, గడ్డం సుధాకర్ కి, పాలేటి రాజు కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ బాధ్యతలు స్వీకరించినందుకు స్థానిక ప్రముఖ కళాకారులు గాజు రాజు, మైసా మధుకర్ ,ప్రశాంత్ ,కొదురుపాక రాజమౌళి ,రాజోజు మధు చారి, కృష్ణం రాజ్ ,జేమ్స్, పద్మ, సుధాకర్ తదితరులు అభినందించారు. 14



# జయశంకర్ జిల్లా టీ.ఎస్.జే.యూ నూతన కమిటీ ఎన్నిక.

**-జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల సంతోష్.**



**భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్. యూ. జే.ఐ) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు గా ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్ ,జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి రాజు, గట్టు రవీందర్, అరిగేలా జనార్దన్, సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు, కడపాక రవి, బొచ్చు భూపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సల్వాలా తిరుపతి, కోశాధికారి గా సంగెమ్ శేఖర్, మీడియా ఇంచార్జి గా కార్మూరి సతీష్, ఈసి సభ్యులుగా వ్యాంసాని రాజు, కె. దేవేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు మాట్లాడుతూ టీ. ఎస్. జే. యూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కు, హక్కుల సాధనకు జిల్లా కమిటీ పని చేస్తుందని, తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ లకు, తమ ఎన్నికకు సహకరించిన జిల్లాలోని జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 15

# శుభాకాంక్షలు తెలిపిన బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాలఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** బిజెపి కార్యవర్గ సభ్యులు ఫిబ్రవరి 14 రోజున తన పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ తన నివాసంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ పరిచారు వారి వెంట బీజేఎ ైఎం మండల అధ్యక్షుడు మైదానం శ్రీకాంత్ సోషల్ మీడియా ఇన్చార్జి గుండా మణికుమార్ ఉన్నారు40

## మారెమ్మ దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్నా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శుక్రవారందుర్గమ్మ తల్లి పండుగ సందర్భంగాఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి ని, మారెమ్మ తల్లి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సాంకేతిక సమస్యలను పునరుద్ధరించాలి



**చిట్యాల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ఆంజనేయ ఆగ్రో కాటన్ ఇండస్ట్రీ ని శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రజనీకాంత్ సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రామాణిక ఆధార్ సర్వర్ సమస్యల వలన సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిచిపోయిందన్నారు. సమాచారం రైతులకు తెలియక పూర్తి సంఖ్యలో వాహనాలు నిలిచి పోవడంతో ప్రైవేటు కొనుగోలుదారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టి సారించి సాంకేతిక సమస్యలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం టేకుమట్ల మండల కార్యదర్శి పోతన వేణి కుమార్ అధ్యక్షులు వాయిలాల రమేష్రైతులు జి శ్రీకాంత్ పి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు 41

## రడం భారత్ ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బోడా హరినాయక్




**సంగెం,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భారత్ పుట్టినరోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు బోడ హరి నాయక్ మర్యాదాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ రాఘవేంద్ర,రేవంత్ రాథోడ్,రాజు,హరి,సాయి ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్ కేసు నమోదు

**గంజాయి సేవించిన రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తాం:సిఐ మహేందర్ రెడ్డి**




**పాలకుర్తి/కొడకండ్ల (జనగామ) ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :**
గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు పాలకుర్తి పోలీసులు. పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని, థానే జిల్లా, నవి ముంబై, రాబేలే ప్రాంతానికి చెందిన ఆశిష్ రామ్ నాయక్ యాదవ్ (20), రాహుల్ రామ్ లఖన్ తివారి (24), ఇద్దరు వ్యక్తులు నవీ ముంబైలోని మోతీ టెక్ ప్రైవేట్ కంపెనీలో కూలీలుగా పనిచేస్తుండేవారు. పని ద్వారా వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా ఎక్కువ డబ్బు సంపాదించాలని ఆలోచనతో గతంలో తమతో కలిసి పనిచేసిన ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ కు చెందిన అన్ను అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నాడని తెలుసుకొని, అతను వద్ద నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి అధిక ధరకు అమ్మాలని నిర్ణయించుకున్నారు. ఇద్దరూ రైలులో భువనేశ్వర్ కు వెళ్లి 30 కిలోల గంజాయిని 16 ప్యాకెట్లలో 180000 రూపాయలకు కొనుగోలు చేశారు. అక్కడినుండి తిరిగి రైలులో ముంబై వెళ్తుండగా వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకోగానే రైలులో పోలీసు తనిఖీలు ప్రారంభమయ్యాయి. వారు భయంతో రైలు దిగి అక్కడి నుండి వరంగల్ బస్ స్టాండ్ చేరుకొని బస్సులో గురువారం పాలకుర్తికి చేరుకున్నారు. పాలకుర్తి నుండి హైదరాబాదు వెళ్లి అటు నుండి ముంబై వెళ్లాలని నిర్ణయించుకున్నారు. పాలకుర్తి బస్టాండ్ లో ఉన్న సమయంలో అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారని సమాచారంతో పోలీసులు తనిఖీ చేస్తుండగా వారిని చూసి భయపడి పారిపోయే క్రమంలో వారిని పట్టుకుని వారి నుండి రెండు లగేజ్ బ్యాగులు, ఒక కాలేజీ బ్యాగు స్వాధీనం చేసుకుని విచారించగా వారు బ్యాగులలో ఎండు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు అంగీకరించారని తెలిపారు. వారి వద్ద నుండి 31.7 కిలోల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వారిని కోర్టుకు పంపించినట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 7,92,500 ఉంటుందని తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, ప్రొబెషనరీ ఎస్ఐ రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్ రాజ్ కుమార్, మనోజ్, సురేష్, రమేష్, రవి, సూర్య ప్రకాష్, యాకయ్య లను వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు. గంజాయి రవాణా చేసినా, సేవించినా పిడి యాక్టు నమోదు చేస్తామని సిఐ మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

# రాష్ట్ర మాల మహానాడు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సంపూర్ణ బంధు

**టేకుమట్ల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బందు పిలుపుమేరకు. టేకుమట్ల మండల మాల మహానాడు ఆధ్యక్షులు కొండ్ర ఓదెలు ఆధ్వర్యంలో వ్యాపార సంస్థలు,విద్యాసంస్థలు సంపూర్ణంగా బంధు నిర్వహించారు. ఈసందర్బ ంగా కొండ్ర ఓదెలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎస్సీలను మోసం చేస్తుందని ఒకే వర్గానికి చెందిన వారికి న్యాయం చేసే విధంగా వర్గీకరణను సూచిస్తుందని అన్నారు. మీ లబ్ధి కోసం వర్గీకరణన చేయకుండా మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వడం చాలా అన్యాయం అన్నారు. మాలలకు 8 శాతం రిజర్వేషన్ను కల్పించాలని



కోరుతున్నాము. స్వార్ధ రాజకీయాల కోసం మాలల,మాదిగల మధ్యల చిచ్చు పెడుతున్నారు. అన్నదమ్ముల వలె కలిసుండే మా మధ్య కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ లబ్దికోసం మా మధ్యలో చిచ్చు పెడుతున్నారు. ఎస్సీ లు అందరూ తిరగబడి రాబోయే రోజుల్లల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బందెల నరేష్,బట్టల మొగిలి,గంధం కృష్ణయ్య, సారయ్య, భూపెల్లి రవీందర్,ఈద భాస్కర్, పసరగొండ లక్ష్మణ్,గంధం కుమార్, మహేష్, బండారు సమ్మయ్య,గంధం కొమురయ్య, సమ్మయ్య,శ్రీను, గంధం రాజనర్సు, బండారి శ్రీను,గం ధం హరీష్,మేకల తిరుపతి, మేకల మొగిలి, సుదర్శన్, బందెల శ్రావణ్,మాల సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కోడిగుడ్లు,రాగిజావ అందించలేం

**- స్పష్టం చేసిన మధ్యాహ్న భోజన వంట కార్మికులు**




**వెంకటాపురం,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కుడుముల సమ్మక్క అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో వంటలు చేస్తున్న వంట కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని అన్నారు. మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు ఏమాత్రం పొంతన లేకపోవడం వలన వంట కార్మికులు అప్పులపాలు అవుతున్నారని అన్నారు.. అందుకే మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ. 25 చొప్పున చెల్లించాలని కోడగుడ్లు,వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని,అప్పటి వరకు కోడిగుడ్లు విద్యార్థులకు అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. చిన్నా చితకా కారణాలతో వంట కార్మికులను తొలగించకుండా జి.ఓ విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అల్పాహారం బిల్లులు ఇప్పటి వరకూ ఒక్కరూపాయి కూడా విడుదల చేయలెదని,ఎలాంటి పారితోషికం లేకుండా విద్యార్థులకు రాగిజావ అందించలేమని అన్నారు. నెలల తరబడి వంట బిల్లులు,వేతనాలు రావడం లేదని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున రావు,శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర నాయకురాలు సీతామహలక్ష్మి, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు సింగు నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్,నాయకులు పోధెం సమ్మక్క,వట్టం పార్వతి,చాగంటి నాగమణి, గౌడాషాల నాగేశ్వరి, అన్నవేణ జ్యోతి,చిట్టెం మల్లమ్మ,భద్ధి రామలక్ష్మి ,వాడం మధురవేణి ,వేల్పుల తిరుపతమ్మ,పూసూరు రాధమ్మ ఏఐటియుసి నాయకులు పోడెం కొండయ్య,వేల్పుల మల్లఖార్జున్

## పుల్వామా దాడి హేయమైన చర్య

**-కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**
జమ్మూ కాశ్మీర్ పుల్వామా లో భారత సైనికులపై దాడి జరిగి 6 సంవత్సరాలైన సందర్భంగా శుక్రవారం రంగశాయిపేట కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ నాటి దాడిలో వీర మరణం పొందిన సైనికులకు నివాళులు అర్పించారు. నాడు పుల్వామా దాడి సమయంలో నగరంలోని రంగశాయిపేటలోని 43 డివిజన్ వెంకటేశ్వర కాలనీకి చెందిన ఆర్మీ జవాన్ శ్రీనివాస్ నాయక్ అక్కడే ఉండి తీవ్రవాదులతో పోరాటం చేశారు. శుక్రవారం జవాన్ శ్రీనివాస్ ను సన్మానించి దేశ సేవలో పాలుపంచుకున్నందుకు గాను అభినందనలు తెలియజేశారు. వెంకటేశ్వ ర కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, తెలంగాణ కాలనీ అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రహల్లాద రావు, ప్రసాద్ శ్రీనివాస్ సుమన్, రంగరాజు రవి, సలీం, ఆశ్వక్ రాజు, అశోక్, కొంకపాక రవి పాల్గొన్నారు.

# జై భీం యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**గార్ల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** గార్ల మండలం పరిధి జీవంచిపల్లిలో నిర్వహించినటువంటి జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మెగా రక్తదాన శిబిరం విజయవంత మైంది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గార్ల ఎస్సై ఎస్.కె రియాజ్ పాషా మరియు గార్ల ప్రముఖులు జితేందర్ అగర్వాల్ రిటైర్డ్ టీచర్ వజ్రం నాగేశ్వరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై రియాజ్ పాషా మాట్లాడుతూ రక్తదానం చేసినవారు ప్రాణదాతలు గా నిలుస్తారని సమాజం పట్ల సేవాగుణం కలిగివున్న యువత అంటే తనకి చాలా ఇష్టమని పిల్లలు పెడదారి పట్టకుండా మందు,మాదక ద్రవ్యాలు కు బానిసలు కాకుండా ఇలాంటి మంచి పనులు చేయాలని జై భీం యువత ను అభినందించారు. ప్రముఖులు వజ్రం నాగేశ్వరావు మాట్లాడుతూ తలసేమియా పిల్లల గురించి రక్త ఎంత అవసరమో రక్తం దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడు తూ యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా రాబోవు తరాలకు సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తారని అని అన్నారు అలాగే మరో అతిథి జితేందర్ అగర్వాల్ మాట్లాడుతూ జై భీం యూత్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని ఈ కార్యక్రమాలకు తన మద్దతు ఎప్పటికీ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జై భీం యూత్ అధ్యక్షులు రంపె గిరి వర్మ మాట్లాడుతూ గార్ల ఎస్సై రియాజ్ పాషా,వజ్రం నాగేశ్వరావు,జితేందర్ అగర్వాల్ రావడం మా జై భీం యూత్ నీ అభినందించడం సంతోషం గా ఉంది అన్నారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని అన్నారు. మళ్ళీ వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం ఉంటుంది అని అన్నారు అన్ని రకాలుగా సహకరించిన యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ మునుముందు మనం అందరం ఇలాగే ఐక్యత భావం తో ఉండి మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. జై భీం యూత్ ఉపాధ్యక్షులు చికుర్తి రవీందర్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం విజయవంతం కావడం చాలా సంతోషం గా ఉంది అని అన్నారు. ఆ తరువాత యూత్ సభ్యులు గద్దపాటి నరసింహారావు మాట్లాడుతూ అనంతరం మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి.. సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మానవసేవ లో భాగంగా జై భీం యువత ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని, 25 మంది పైగా దాతలు రక్తం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిరిపంగి రంజిత్,మంగలి వంశిధర్,సిరిపంగి ఆకాశ్,మాచర్ల సాయి, పిడమర్తి నాగరాజు,పవన్ ,వల్లపు దాసు చైతన్య,మారేడు రోహిత్ ఎడ్ల రాజశేఖర్,వడ్డేపల్లి మహేష్, దేశపాక సాయి,శ్రీకాంత్, చలవాది సందీప్, తిప్పారపు నాగరాజు, కొమిరె రవితేజ, ఉమేష్,చరణ్ ,రాకేష్,పల్లెపంగు నాగరాజు, కొమిరే చరణ్ ,సాయి ,పాషా,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ):** అయ్యప్ప సేవా సమితి ఇల్లంద వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామ ఆఖేరు వాగు ఒడ్డున గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్,అయ్యప్ప సేవా సమితి ప్రతినిధి పెంచాల కుమారస్వామి ఆధ్వర్యంలో కేంద్రం ఖాదీ,చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా పెంచాల కుమారస్వామి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాంపల్లి యాకయ్య,ఆభర్ల సాయిలు,పెదగోని కవిరాజు, పోలేపల్లి శ్రీను,సట్ల సుభాష్,బూడిద రమేష్,అడుప రాజు,అమరావతి రాజు,కావటి రాజు,సమ్మెట రాజు, సుంకరి ప్రశాంత్,సట్ల అనిల్, పాల్గొన్నారు.

# రక్తహీనత లేని భారత్ లక్ష్యం

## - బివిపి ఆధ్వర్యంలో ఎనిమియా మాత్రల పంపిణీ




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని దేశాయి పేట లో గల నాగార్జున ప్రైమ్ హై స్కూల్ లో ఏనీమియా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. జరిగిన సమావేశంలో బివిపి కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ నిర్వహించే కార్యక్రమల్లో రక్తహీనత నిర్మూలన కార్యక్రమం ముఖ్యమైనది అని అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సంస్కారం పెంపొందించడానికి జాతీయ బృంద గీతాల పోటీలతో పాటు, వ్యాసరచన, పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రమాదశావత్తు అంగ వికలాంగులైన వారికి తమ సంస్థ నుండి కృత్రిమ అవయవాలను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీవీపీ అధ్యక్షుడు డాక్టర్ డి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. 8,9,10 తరగతులకు చెందిన 120 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారిలో హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్ విత్ పోరిక్ ఆసిడ్, కాల్షియం, విటమిన్ డి3 మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ఫార్మసీ విద్యార్థులు సి. సోనాలిక, ఆసిఫా, గీత, అఖిల పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను

## పరామర్శించిన జీ.కే.రాంబాబు





**గీసుగోండ,పిబ్రవరి14 (ప్రజాజ్యోతి):** 16వ డివిజన్ ధర్మారంలో ఇటీవల మృతిచెందిన పర్శ కొమురమ్మ, అంకెశ్వరపు ఎల్లమ్మ,గట్టికోప్పుల శ్రీకాంత్,బలిజె సరస్వతి,కుటుంబాలను శుక్రవారం రోజున బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు పరామర్శించి ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి 50కెజిల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,కంది క్రాంతికుమార్,బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు అరే కుమారస్వామి,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతల శ్రీనివాస్,బైకని వెంకటేష్,బీజేపీ నాయకులు నాగరాజు,పొలాబోయిన నవీన్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న టిఈఈ 1104 యూనియన్ నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ తల్లిని, అదేవిధంగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన రామప్ప (యునెస్కో) రామలింగేశ్వర స్వామిని, మినీ మేడారం జాతర సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను శుక్రవారం విద్యుత్ శాఖ టిఈఈ 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేమునూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబు, సలహాదారులు ఆర్. జనార్ధన్ రెడ్డి,కోశాధికారి శ్రీనివాస్,కంపెనీ(టిజిఎన్ పిడిసిఎల్)అదనపు కార్యదర్శి కె.రంగారావుతో పాటు 1104 యూనియన్ నాయకులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ టిఈఈ 1104 యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పి. జగదీష్,భూపాలపల్లి ప్రాంతీయ అధ్యక్షుడు షేక్ జాహురొద్దీన్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటేరు మల్లయ్య,ఆదరపు కార్యదర్శి ఎస్.నర్సింగరావు,కోశాధికారి వి. శ్రీనివాస్, ఎం.రమేష్,కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ జె. శ్రీనివాస్,వరంగల్ ప్రాంతీయ కార్యదర్శి వి. హరిహరచారి, హన్మకొండ ప్రాంతీయ అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కె.శ్రీనివాస్, ములుగు డివిజన్ అధ్యక్షుడు కొండసమ్మయ్య, సెక్రటరీ ఆర్.క్రిషాకర్,బి. ప్రశాంత్,కోశాధికారి ఎ. రాజు,భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎం.శ్రీధర్ రెడ్డి, సెక్రెటరీ కె.శ్రీకాంత్,కార్య నిర్వాహక అధ్యక్షుడు గుర్రం సుమన్, అదనపు కార్యదర్శి కె.నరేష్, కోశాధికారి రాజు,రవీంద్ర ప్రసాద్, అశోక్ ,సిహెచ్ రాం చందర్, మహేందర్ రెడ్డి,ఎన్.రామకృష్ణ, రాంచందర్,అయ్యుం పాషా తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ సమ్మక్క జాతరకు భక్తుల ప్రత్యేక పూజలు

**భీముదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని కొత్తకొండ,ముల్కనూర్ గ్రామాలలో భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శుక్రవారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. దర్శనానికి భక్తులు బారులు తీరారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో గల మినీ జాతరకు పెద్ద మొత్తంలో భక్తులు తరలి వచ్చి తల్లులను దర్శించుకుంటున్నారు. పుట్టెంట్రుకలు సమర్పిస్తూ, నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద మొత్తంలో వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా అధికారులు, కొత్తకొండ గ్రామ ప్రత్యేకాధికారి ఎం పి ఓ నాగరాజు, దేవాదాయ శాఖ ఈవో కిషన్ రావు ఏర్పాట్లు చేశారు. పూజారులు అధికారులు భక్తులకు దర్శనం చేసుకునేందుకు ఇబ్బందులు కలుగకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, దేవాలయ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి , కంకల సమ్మయ్య, అన్నూరి సదానందం,,పూదరి రవీందర్,కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధమల్ల వెంకటేష్, మాజీ డైరెక్టర్ కొంగడ సమ్మయ్య, గాజుల సతీష్, లక్ష్మణ్ నాయక్, కోతి రవీందర్, దూడల సంపత్ గౌడ్, కోక్కరకొండ రాజు,గుర్రాల భాస్కర్ రెడ్డి , బుర్ర సమ్మయ్య, రంజిత్ ,కంతుల మోహన్, జోడు ముంతల వెంకటస్వామి, సిద్ధమల్ల రాజమౌళి, అశోక్, రాయిశెట్టి వణేష్, మా రెడ్డి తిరుపతి రెడ్డి, చంటయ్యపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, ఎర్రంశెట్టి ఉపేందర్, లింగమూర్తి, రావుల కిరణ్, బోల్లవేన సమ్మయ్య, అధికారులు , ఎంపీ ఓ నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి దేవాలయ పరిసర ప్రాంతాలలో తమ సిబ్బందిచే పారిశుద్ధనిర్వహించారు .

# జాతీయస్థాయి క్రీడలో మెరిసిన గురుకుల విద్యార్థిని రుచిత



**పర్వతగిరి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ఎం రుచిత జాతీయ స్థాయి ఫెన్సింగ్ గేమ్ లో గెలుపొంది రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ పి. అపర్ణ తెలిపారు. బీహార్ లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10, 11 ,12 ,13 తారీకులలో జరిగిన పోటి లో గెలిచిన రుచితను పాఠశాల ప్రిన్సపాల్ ,ఉపాధ్యాయ బృందం, పేరెంట్ కమిటీ అభినందించారు. 36

## అమర జవాన్ల త్యాగం మరువలేనిది



**తొర్రూరు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
పుల్వామ లో అమరులైన వీర యోధుల ను స్మరిస్తూ శుక్రవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళుతున్న భారత సైనికులపై పుల్వామ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు దొంగచాటుగా బాంబు దాడులకు ఫాల్పడి 20మంది ని పొట్టన పెట్టుకున్నారని,పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది అని వారి ఆత్మ లకు శాంతి చేకూరేలా ప్రతీ భారతీయుడు ఈరోజు వారికి నివాళులు అర్పించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ పుల్వామ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతమొందించి ప్రతీకారం తీర్చుకున్నాడు అని, దాయాదులు మరోసారి భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చావుదెబ్బ తీసశాడని,భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ధేశ భద్రత కోసం రాజీ లేని నిర్ణయాలు తీసుకోవడం అని తెలిపారు. ధేశం కోసం తమ ప్రాణాలను త్రృణ ప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు ధేశం యావత్తూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా, మండల నాయకులుఎనగందుల శ్రవణ్, అలిసెరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, గడ్డల శేఖర్, గట్ల భరత్, జలగం రవి, దేవరకొండ విష్ణు, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్, నడిగడ్డ సందీప్, పప్పు శెట్టి సంతోష్,నర్కుటి ఛలపతి రాజ్,ధరావత్ తేజస్, రాజశేఖర్, సందీప్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్ ,మచ్చ ఉదయ్,కక్కెర్ల సురేష్ పాల్గొన్నారు. 17

## న్యాయమూర్తులు న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపై జరిగే దాడులే బార్ అసోసియేషన్ తొర్రూరు



**తొర్రూరు, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
రంగారెడ్డి కోర్టులో గురువారం ఒక మహిళా జిల్లా న్యాయమూర్తి పై ఒక ముద్దాయి దాడి చేసిన సంఘటన న్యాయవ్యవస్థకే తీవ్రమయిన అవమానమని తొర్రూరు బార్ అసోసియేషన్ ఖండించింది. ఇటీవల న్యాయవాదుల పైనే దాడులు జరగడం దారుణమంటే, నిన్న న్యాయమూర్తిపై ఏకంగా ముద్దాయి దాడి చేయడం చూస్తుంటే, సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ పరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కలువకొలను ప్రవీణ్ రాజు జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం పేర్కొన్నారు.
న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయమూర్తులు మరియు న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, వెంకటేశ్వర స్వామి, రఘురామ్ రెడ్డి, వల్లపు అయిలోని,బానోత్ లాలు, బాషిపంగు వెంకటేశ్వర్లు, క్రుపావతి,యాకేందర్, నర్కుటి గోపాల్, విజయ, గంపల ప్రవీణ్, సూరెపల్లి శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. 19

## వరంగల్ కేంద్రంగా సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలి

**- సకల కళా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకం**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా కేంద్రంగా నూతన సినిమా హబ్ కారిడార్ ను ఏర్పాటు చేయడం అవసరమని, ఆదిశగా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సకల కళా సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు సినిమాకు సమాం తరంగా తెలంగాణ మూలాలున్న తెలంగాణ ప్రాంతీయ సినిమా రూపొందడంలో తెలంగాణ రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ తో పాటు 24 క్రాఫ్ట్స్ విభాగాలలో కనీస మౌలిక సదుపాయాలతో కావలిసిన సంస్థలు తెలంగాణ రెండవ రాజధానిగా భావిస్తున్న వరంగల్ లో ఏర్పాటు చేయాలన్నారు. ధనార్జనే ధ్యేయంగా లాభాల లావాదేవీల కోసమే సినిమా అనే భావనతో ఆంధ్ర పెత్తందార్లు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. పాలకులు నాడు నేడు స్వయం రాష్ట్రంలో కూడా తెలంగాణ సినిమా పరిశ్రమకు పాలసీ ప్రకటించక పోవడంపై మండిప డ్డారు. ఉమ్మడి రాజధానిగా హైదరా బాద్ 10 ఏండ్ల గడువు ముగిసీ సంవత్సరం దాటినా నేటికి ఇంకా పాలకులు తెలంగాణ ప్రజల స్వీయ రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులను కాపాడటంలో విఫలమై నారని భావించాలన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర సినిమా కొత్త పాలసీని ప్రకటించాలని కోరారు. తెలంగాణ సినీ పరిశ్రమను అభివృద్ధి చేయటానికి తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థను సమూల ప్రక్షాళన చేయాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారితో పాటు ఖాళీగా ఉన్న ఆరు డైరెక్టర్స్ నియామకాలు తెలంగాణ రాష్ట్ర సినిమా ఇండస్ట్రీలో అనుభవ జ్ఞులైన వారితో భర్తీ చేయాలని, కొత్త సినిమా టైటిల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ బాధ్యత ప్రైవేట్ ఫిల్మ్ చాంబర్స్ సంస్థల వద్ద కాకుండా టీఎఫ్ డీసీ ప్రభుత్వ సంస్థ ఆధీనంలో ఉండాలని, తెలంగా ణ సెన్సార్ బోర్డు పని తీరుచట్టాలకు అనుగుణంగా ఉండాలని, అవినీతికి, బంధు ప్రీతికి, ప్రాంతీ య వివక్షతకు తావు లేకుండా నిస్పక్షపాతం గా అధికారుల వ్యవహారం ఉండేలా చర్య లు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సినిమా, టీవీ, జానపద సాహిత్య, సంగీత, నృత్య, నాటక కళాకారుల ఐక్య వేదిక నుంచి డిమాండ్ చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లా సమావేశాలు ఈ నెలలో రెండు సార్లు జరిగాయని, మొదటి సమావేశం రత్నా హొటల్ లో, రెండవ సమావేశం పద్మశాలి కమ్యూటీ హాల్ లో జరిగిందని తెలిపారు. ఈసమా వేశంలో సామల గణేష్, ఆడెపు రవీందర్, టీవీ అశోక్, విప్పాన పెల్లి రవీందర్, పోలేపాక యాదగిరి, ప్రసాద్, లింగాల ఇమ్మాన్యుల్, కళా రాజేశ్వరరావు, ఆలేటి శ్యామ్, జడల శివ, నాజీర్, సీతలా రాఘవేందర్, సాగర్, బుల్లెట్ వెంకన్న, వైద్యుల రజిత రెడ్డి, ఆకుతోట అశోక్, మధు సూదన్, శ్రీమన్నారాయణ, పాలేటి రాజు, వెన్నమల్ల వెంకటేష్, సుదమాల అశోక్, జన్ను శివ, ఈశ్వర్ ప్రసాద్, గజ్జి దినకర్, అంజలి, బేడిదే వీరన్న, నిరంజన్, బిర్రు సురేందర్, గబ్బుట కృష్ణ పాల్గొన్నారు. సిని మా, టీవీ, జానపద సాహిత్య, సంగీత, నృత్య, నాటక కళాకారుల ఐక్య వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ గా గడ్డం సుధాకర్ ను నియమించారు. భవిష్యత్తులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న కళాకారులతో ఒక్క సినిమా ప్రారంభం కానున్నట్లు కన్వీనర్ గడ్డం సుధాకర్ తెలిపారు. పూర్తిగా హాస్య భరిత చిత్రమని మొట్ట మొదటి వరంగల్ సినిమాగా చెప్పుకునేలాగా ఈ సినిమా ఉంటుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆసక్తి ఉన్న కళాకారులు ఫోన్ నెంబర్ గడ్డం సుధాకర్ కన్వీనర్ 9603050588లో సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**- వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) :**
అన్న అని పిలిస్తే నేను ఉన్నాను అంటూ పలికే వ్యక్తి ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం జనమే తన బలమని నమ్మే నిస్వార్థ నాయకుడు ఈగ మల్లేశం అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి అన్నారు. శుక్రవారం కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్, పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం జన్మదిన వేడుకలను వర్ధన్నపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,సీనియర్ నాయకులు సిలివేరు కుమారస్వామి హాజరయ్యారు. మొదట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఈగ మల్లేశం జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. అనంతరం ఈగ మల్లేశం స్వగృహంలో నిర్వహించిన వేడుకల్లో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రెస్ క్లబ్ కోశాధికారి పిట్టల భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ,ప్రెస్ క్లబ్ సభ్యులు కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు, సమ్మెట రాజు,సట్ల అనిల్,పసునూరి మురళి,ఆభర్ల బాలకొమురయ్య, నాయకులు పెంచికల కుమారస్వామి,తుమ్మల యాకయ్య,ఏరుకొండ వేణుగోపాల్ రావు,మాజీ సహకార సంఘం డైరెక్టర్ కంకర శ్రీనివాస్,కొండేటి శ్రీనివాస్,పిట్టల రాజు, పెదగోని కవిరాజు,సిలువేరు రాజుకుమార్,పుట్ట రఘు గౌడ్,జర్నలిస్టులు మహ్మద్ అజిజుద్దీన్,రాజు, నరేష్,వివిధ సంఘాల నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతుబంధు పై మాట్లాడే హక్కు లేదు



**భీమదేవరపల్లిఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) :**
.. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతుబంధు విషయంపై మాట్లాడే హక్కు లేదని కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కర్ణాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూ ర్ లో పత్రిక విలేకరులతో మాట్లాడు తూ బిఆర్ఎస్ చేసిన పనులు ఏంటో చూపించాలని వారు డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలలో రైతు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలో మాత్రమే రెండు లక్షల రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేసింది. రైతు రుణమాఫీ తో పాటు ఫ్రీ కరంటు ,ఉచిత బస్సు, గ్యాస్ సబ్సిడీ, రైతులకు 500 బోనస్, 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఘనత బిఆర్ ఎస్ పార్టీది .ప్రజలకు కుటుంబాలకు ఇబ్బందుల అవుతుందని ప్రభుత్వ ము వెంటనే రేషన్ కార్డులు విచారణ చేసి రేషన్ కార్డులు మంజూరు చేస్తుంది ,విద్యార్థిని విద్యార్థులకు పట్టించుకోకపోతే ప్రభుత్వం వెంటనేస్కాలర్షిప్ పెంచారు . ప్రభుత్వం వచ్చి 14 నెలల్లో 56000 ఉద్యోగాలు నియమించారు. గత ప్రభుత్వము ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని హెచ్చరించారు. రైతు బంధు కూడా ఎకరం నుండి మొదలుకొని చివరి దశ వరకు వేస్తారని చెప్పారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జయకృష్ణ, శ్రీనివాస్ రాజు, రమేష్ ,సుధీర్, సుధాకర్ పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల విద్యాధికారికి ఘన సన్మానం



**టేకుమట్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) :**
టేకుమట్ల మండల కేంద్రంలోని హై స్కూల్ హెడ్మాస్టర్ ఎంఈఓ చిదిరాల సుధాకర్ ను చిట్యాల, మొగుల్లపల్లి ,టేకుమట్ల, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న తెలుగు భాష ఉపాధ్యా యులు సుధాకర్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్య అభిమానంతో తెలుగు భాష మీద అభిమానంతో ఐదు శతకాలు రచించి ఒక పుస్తకము ఆవిష్కరించినారు. తెలుగు భాష మీద అభిమానం తో కవితలు వ్రాసిన సకల గుణాబీరాముడు, మృదుస్వభావి, సాహిత్య ప్రియుడు, సహనశీలుడు అని కొనియాడారు. 42

# సామాజిక భాధ్యతతో ప్రజాసంఘూలు పనిచేయడం అభినందనీయం



**సామాజిక భాధ్యత తో ప్రజా సంఘూలు పనిచేయడం అభినందనీయం..**

**లి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

ప్రజా సంఘూలు సామాజిక భాధ్యత తో పనిచేయడం అభినందనీయమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో మహిళా సహాయత కమిటీ సభ్యులకు లింగాధారిత హింస నివారణ, పరిష్కారా లపై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. మహిళలు సామాజిక చైతన్యం లో ముఖ్య పాత్ర వహిస్తూ, గ్రామంలోని సమస్య లను పరిష్కరిస్తూ, అభివృద్ధి కి సహకరిస్తున్నారని, మహిళా సమస్య లను,కుటుంబ సమస్య లను కూడా గుర్తించి నివారించాలని అన్నారు. మహిళలు కుటుంబ అభివృద్ధి లోనే కాకుండా సమాజం లో కూడా గౌరవస్థితి లో ఉన్నారని అన్నారు. అలాగే మహిళ పైన, ఆడపిల్లలు పైన జరుగుతున్న దాడులు, హింస ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, ప్రశ్నించాలని, ప్రతిఘటించాలని అన్నారు. గ్రామాల లో కుటుంబ హింస కు కారణాలను, సహకరించే వ్యవస్థ లను అందరికి తెలియజేయాలని అన్నారు. సంస్థ సమస్య లలో ఉన్న మహిళ లకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు, అవసరం అయిన కుటుంబాలకు కౌన్సిలింగ్, హక్కులు కల్పించడానికి న్యాయ సహాయం, అందిస్తున్నారని అన్నారు. హనుమకొండ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఈ రజిత మాట్లాడుతూ.. మహిళా సమస్య లపై అందరు మాట్లాడాలని, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మహిళలకు సహకరం అందించి, రక్షణ కల్పించే వ్యవస్థ ల సమన్వయం తోసమస్యలు ఎదుర్కొంటున్న, హింస కు గురైన మహిళలకు లకు గ్రామస్థాయి మహిళా సహాయత కమిటీలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు సురేష్, రైతు సంఘ అధ్యక్షులు సాంబయ్య, వి ఓఏ జయ, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్ విజయ, ఆత్మకూరు మండలం ఆత్మకూరు,కామరం, అగ్రహంపాడు, పెద్దాపూర్, అక్కంపేట మహిళా సహాయత కమిటీ సభ్యులు, సర్వోదయ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ పాల్గొన్నారు.



# మారమ్మ పండుగలో పాల్గొని బోనమెత్తిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినీ రెడ్డి.





**రాయపర్తి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో మారమ్మ తల్లి పండుగలో పాల్గొని బోనం ఎత్తిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో జరిగిన మారమ్మ తల్లి బోనాల పండుగలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాల తో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందాలని వారు ప్రార్థించారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు మన అనుబంధానికి నిదర్శనం అని, ప్రజల ఐక్యతకు, సమాజ శ్రేయస్సుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. భక్తుల నడుమ ఎమ్మెల్యే పాల్గొనడంతో గ్రామంలో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, మహిళలు వారికి సాదర స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయ క్, మాజీ. టి. పి. సి. సి కార్యదర్శి బి ల్ల సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగ్గల యాదగిరి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయానికి విరాళం



**మంగపేట, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ):**

మంగపేట మండలం బోరు నరసాపురం గ్రామంలోని గౌరారం వాగు ఒడ్డున స్వయంభుగా వెలసిన మహా కనకదుర్గమ్మ తల్లి దేవాలయ ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కడియాల సుదర్శన్ నాయుడు 21 వేల రూపాయల చెక్కును ఆలయ పూజారి మానుపల్లి వేణుకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పూజారి వేణు మాట్లాడుతూ వారికి వారి కుటుంబం పై ఆ దుర్గాదేవి ఆశీస్సులు. ఎల్లవేళలా ఉండాలని కోరారు. అమ్మవారి ఆలయం నిర్మాణంలో ఉంది దాతలు ఎవరైనా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

# జాగృతి పోలీస్ కళాబృందం విద్యార్థులకు డ్రగ్స్ గుట్కాపై అవగాహన



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

జాగృతి పోలీస్ కళాబృందం చే విద్యార్థులకు డ్రగ్స్ ,గుట్కా తదితర అంశాలపై అవగాహన సదస్సును వరంగల్ సిపి ఆదేశానుసారం నిర్వహించారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం, ముల్కనూర్ పోలీస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ ఏకెవిఆర్ జూనియర్ కాలేజ్, మోడల్ స్కూల్ విద్యార్థులకు యువత డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని, ఎవరైనా గంజాయి అమ్మినా, సేవించినా 87125844 73 మొబైల్ నెంబరుకు సమాచారమందిం చాలని చెప్తు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, సైబర్ క్రైమ్స్ పై వివరంగ తెలియ పరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడుతు,కాలేజ్ పిల్లలతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఏ కే వి ఆర్ ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, ఏఎస్ఐ సంపత్, కాలేజ్ యాజమాన్యం, అధ్యాపక బృందం, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి డబ్ల్యూ. ఏ. ఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్, విద్యార్థులు200 మంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ

**- అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి**

**-మంద శ్రీకాంత్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

హనుమకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అలాగే డిఇఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున నగరంలోని రాంనగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలు జూనియర్ కళాశాలలు అలాగే స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వేల లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. ఒక్క కాలేజీకి పర్మిషన్ తీసుకోనీ నాలుగు ఐదు బ్రాంచ్ లు ఏర్పాటు చేసుకోనీ నడిపిస్తున్నారని, ఇంత జరుగుతున్న ఇప్పటి వం-కు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డీఈఓ ఒక్క కాలేజీ స్కూలుకి కూడా పొయ్యి పర్యవేక్షించిన పాపాన పోలేదన్నారు. వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల గుర్తింపును రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి కొమ్ముకాస్తున్న హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, సాయి కుమార్, మల్లేష్, అజయ్, పవన్, నాగరాజ్, సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు. 5

# జిల్లా ప్రజా పరిషత్ నూతన డైరీ ఆవిష్కరణ.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

2025 సంవత్సరం జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ డిప్యూటీ సీఈవో ల నూతన డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ యం. విద్యాలత డి. ఆర్. డి. ఓ మేన శీను, డిప్యూటీ సీఈవో భూక్య రవి, అడిషనల్ డి. ఆర్. డి. ఓ యం. శ్రీనివాసరావు, యంపిడీఓ ల సంఘం అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ యాదగిరి కి ఎస్ ఐ గా ప్రమోషన్



**పర్వతగిరి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా పర్వతగిరి సర్కిల్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఏఎస్ఐ యాదగిరి కి సెంట్రల్ క్రైమ్ స్టేషన్లో ఎస్ ఐ గా ప్రమోషన్ రాగ శుక్రవారం పర్వతగి పోలీస్ స్టేషన్ స్థానిక ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బందితో కలిసి ఏఎస్ఐ యాదగిరి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.